epaper.republichindustan.in

RNI REG.NO. TELTEL/2021/83468


# రిపబ్లిక్ హిందుస్థాన్

తెలుగు దినపత్రిక

సంపుటి : 5 సంచిక : 350 వేల : 5/-

ఆదివారం | 15.12.2024 | ఆదిలాబాద్ | నిజామాబాద్ | వరంగల్ | మంచిర్యాల | ఆసిఫాబాద్ | నిర్మల్ | మహబూబాబాద్ హైదరాబాద్ www.republichindustan.in

COMBO OFFER
Two Websites at Just ₹9900/-
• Responsive website
• CMS E-PAPER + MAIN WEBSITE
• AI AUTOMATIC CONTENT WRITER (NEWS • OTHERS CONTENT)
• EARN MONEY WITH GOOGLE ADSENSE
at Just ₹9900/-
8985614333
Powered by: WEB39.IN



## పార్లమెంటుపై దాడిలో అమరులైన వారికి శ్రద్ధాంజలి ఘటించిన ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ , రిపబ్లిక్ హిందుస్థాన్ : పార్లమెంటుపై 2001లో దాడి జరగగా ఆ దాడిని అడ్డుకొనే క్రమంలో ప్రాణత్యాగం చేసిన వీరులకు ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ రోజు శ్రద్ధాంజలి ఘటించారు.

ప్రధాని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ఒక సందేశాన్ని పొందుపరుస్తూ, ఇలా పేర్కొన్నారు:

"పార్లమెంటుపై 2001లో దాడి జరిగిన సందర్భంగా ఆ దాడిని అడ్డుకొనే క్రమంలో ప్రాణత్యాగానికైనా వెనుదీయక అమరులైన వీరులకు శ్రద్ధాంజలి ఘటించాను. వారు చేసిన త్యాగం మన దేశ ప్రజలకు ఎప్పటికీ ప్రేరణను అందిస్తూ ఉంటుంది. ఆ వీరులు కనబరిచిన ధైర్య సాహసాలకు, అంకిత భావానికి మనం సదా కృతజ్ఞులమై ఉంటాం."

## కేసీఆర్ ప్రభుత్వం క్రైస్తవుల సంక్షేమానికి చేసిన కృషి అపూర్వం

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

జూబ్లీహిల్స్‌లో ప్రి–క్రిస్మస్ సంబరాలు ఘనంగా నిర్వహణ..క్రైస్తవ సోదరులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన కేటీఆర్

హైదరాబాద్ :

రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికీ ముందస్తు (అడ్వాన్స్‌డ్) క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలను బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలియజేశారు. "ఈ పండుగ ప్రేమ, శాంతి, ఆనందాలను అందరికీ పంచాలని కోరుకుంటున్నాను" అని కేటీఆర్ అన్నారు. కేటీఆర్, మాగంటి గోపీనాథ్ తదితరులు క్రిస్మస్ కేక్ కట్ చేసి పండుగ వేడుకలను ప్రారంభించారు. అనంతరం క్రైస్తవ మత పెద్దలతో కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని, రాష్ట్ర ప్రజల శాంతి, సుఖశాంతుల కోసం దేవుని ఆశీర్వాదాలను కోరారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో జరిగిన ప్రి–క్రిస్మస్ వేడుకలు కన్నుల పండుగగా జరిగాయి. ఈ కార్యక్రమానికి కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్థానిక ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్, క్రైస్తవ మత పెద్దలు, పలువురు బీఆర్ఎస్ నాయకులు, భక్తులు భారీ సంఖ్యలో ఈ వేడుకలో పాల్గొన్నారు.

**కేసీఆర్ ప్రభుత్వం క్రైస్తవుల సంక్షేమానికి చేసిన కృషి అపూర్వం: కేటీఆర్**



ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, గత కేసీఆర్ ప్రభుత్వం క్రిస్మస్ పండుగను రాష్ట్ర పండుగగా గుర్తించి, ప్రత్యేక సెలవులను ప్రకటించడం, పేద క్రైస్తవ విద్యార్థులకు విదేశీ విద్య కోసం రూ. 20 లక్షల స్కాలర్‌షిప్‌ను అందించడం వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసిందన్నారు. "నగరంలో క్రైస్తవ భవనం నిర్మాణం ఇప్పటికే ప్రారంభమై పూర్తి కావొస్తోంది. చర్చిల నిర్మాణానికి అనుమతుల ప్రక్రియను సరళతరం చేయడం, క్రైస్తవ గ్రేవ్‌యార్డుల అభివృద్ధి వంటి చర్యలు క్రైస్తవుల సంక్షేమానికి గత ప్రభుత్వం ఎంతగానో ప్రయత్నం చేసిందన్నారు.

మరోవైపు కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన పండగ కానుకలను, సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే నిలిపివేయడం బాధాకరమన్నారు. 10 ఏళ్ల కేసీఆర్ హయాంలో మత సామరస్యం నిలకడగా ఉండగా, ప్రస్తుతం శాంతి భద్రతల పరిస్థితులు మారిపోయాయి" అని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. విభిన్న మతాల ప్రజలు, మత పెద్దలు ఈ వేడుకల్లో పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమానికి వచ్చిన అన్నీ మతాల పెద్దలు, ప్రజలు ఇదే విధంగా భవిష్యత్తులోనూ మతాలకతీతంగా కలిసి మెలిసి శాంతియుతంగా ముందుకు పోవాలని కేటీఆర్ కోరారు.

## మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ ధ్యేయం



- మహిళా రక్షక దళాలు గా ఎదగాలి
- పలు అభివృద్ధి సంక్షేమ పథకాలకు శంకుస్థాపనలు చేసిన ఇంఛార్జి మంత్రి సీతక్క.

**శనివారం అదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలం లో పంచాయితి రాజ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో**
**శంభూగూడ నుండి శివనూర్ గ్రామం వరకు 3 కోట్ల 24 లక్షల రూపాయలతో బీటి రోడ్ , లక్కరం నుండి చింతగూడ వరకు 8 కోట్ల రూపాయలతో బిటి రోడ్డు నిర్మాణం పనులకు శంఖుస్థాపన చేసిన మంత్రి సీతక్క.**

2లో

## చిరుత దాడి ఘటనలో డెడ్రా గ్రామస్తులకు అటవీ అధికారుల అవగాహన కార్యక్రమం



### మహిళా పై దాడి చేసిన నేపథ్యంలో ........

రిపబ్లిక్ హిందూస్తాన్. బజార్ హత్నూర్ మండలంలోని డెడ్రా గ్రామపంచాయతీ పరిధిలో శనివారం రోజు ఉదయం అర్క భీమా బాయి పై చిరుత దాడి చేయడంతో అటవీ అధికారులు అందరూ అప్రమత్తమై వివిధ గ్రామాల ప్రజలకు శనివారం అవగాహన

2 లో

## రేపటి నుంచే గ్రూప్ 2 పరీక్షలు!

- మహిళ అభ్యర్థులకు మంగళసూత్రం గాజులకు పర్మిషన్...
- నిమిషం ఆలస్యమైన ఇంటికే

హైదరాబాద్, డిసెంబర్ 14: తెలంగాణలో ఆదివారం, సోమవారం గ్రూప్ 2 పరీక్ష నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. 783 పోస్టుల భర్తీకి గ్రూప్ 2 నోటిఫికేషన్ ను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఇవ్వగా.. 5,51, 847 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు.



రాష్ట్ర వ్యాప్తంగా 58 రిజీయన్ కేంద్రాల్లో 1368 పరీక్షా కేంద్రాలను ఎగ్జామ్ నిర్వహణ కోసం ఏర్పాటు చేశారు. డిసెంబర్ 15, 16 తేదీల్లో రెండు రోజుల పా టు, నాలుగు పేపర్ల ఎగ్జామ్ జరగనుంది. డిసెంబర్ 9 నుంచే ఆన్ లైన్ లో హాల్ టికెట్లు అభ్యర్థులకు అందు బాటులో ఉంచారు.

## పెళ్ళికి సీఎం ను ఆహ్వానించిన పీవీ సింధు



హైదరాబాద్:, డిసెంబర్ 14 భారత షెట్లర్, ఒలింపిక్ పతక విజేత పీవీ సింధు ఈ రోజు సాయంత్రం తెలం గాణ

## గ్రూప్ - II పరీక్షకు ప్రతిష్ట బందోబస్తు ఏర్పాటు

**— జిల్లా ఎస్పీ గౌష్ ఆలం**

- డిసెంబర్ 15 మరియు 16వ తారీకులలో గ్రూప్ టు పరీక్షలు.
- జిల్లాలోని 29 సెంటర్ల నందు పరీక్ష రాస్తున్న 10428 అభ్యర్థులు.
- అభ్యర్థులు సూచించిన నియమ నిబంధనలను కచ్చితంగా పాటించాలి.
- అభ్యర్థులకు బయోమెట్రిక్ ద్వారా హాజరు విధానం.
- పరీక్షా కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్ (సెక్షన్ 144) అమలు..
- 300 మంది పోలీసు సిబ్బందితో గ్రూప్ 2 పరీక్ష



రిపబ్లిక్ హిందుస్థాన్ , ఆదిలాబాద్ : డిసెంబర్ 15 మరియు 16వ తారీకులలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న గ్రూప్ 2 పరీక్ష కు ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా 29 సెంటర్ల నందు 10428 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారు. ఈ సందర్భంగా పరీక్ష సజావుగా జరిగేందుకు పోలీస్ శాఖ తరపున పూర్తి ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ గౌష్ ఆలం ఐపీఎస్ తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ

1) పరీక్షా కేంద్రాల వెలుపల భాగంలో పోలీస్ యంత్రాంగం విధులను నిర్వర్తిస్తుందని పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు హాల్ టికెట్ నందు సూచించబడిన నిబంధనలను కచ్చితంగా పాటించాలని తెలిపారు.

2) అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు నిర్ణీత సమయానికి ముందే చేరుకునేలా ఉండాలని, పరీక్షా కేంద్రంలో విధులు నిర్వర్తించే ప్రతి ఒక్క వ్యక్తి కచ్చితంగా గుర్తింపు కార్డులను కలిగి ఉండాలని లేని వారిని లోనికి

## సంగారెడ్డి జిల్లా మల్కాపూర్ చెరువులో యుద్ధ ట్యాంకర్ల ట్రయల్ రన్!

సంగారెడ్డి జిల్లా: డిసెంబర్ 14 దేశ సరిహద్దుల్లో బాంబుల తో గర్జనలు చేసే యుద్ధ ట్యాంకర్లు..ఈరోజు సంగా రెడ్డి జిల్లా మల్కాపూర్ చెరువులో ప్రత్యక్షమయ్యా యి. భారీ ఆకారంతో యుద్ధ మైదానా ల్లో పరుగులు తీసే ఈ ట్యాంకర్లు చెరువులో పడవల ప్రయాణిస్తూ.. స్థానిక ప్రజలను ఆకట్టు కున్నాయి.

సంగారెడ్డి జిల్లాలోని ఎద్దు మైలారం ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ లో యుద్ధ ట్యాంకర్లను తయారు చేస్తున్నారు. ఇక్కడ నుంచే వీటిని భారత సైన్యానికి అంది స్తుంటారు. ఇవి దేశం నలుమూలల భారత సైనిక దళాల్లో చేరి విధులు నిర్వహిసుంటాయి.

అలాంటి ట్యాంకర్లు కఠినమైన మైదానంలోనే కాకుండా.. నీటిలోనూ ప్రయాణం సాగించేందుకు వీలుగా రూపొందించారు. యుద్ధక్షేత్రాల్లో ఎక్కడైనా కాలువలు, నదులు ఎదురైతే ఆ అడ్డంకులను సులువుగా అధిగమించేలా వీటిని డిజైన్ చేశారు.

ఈ కారణంగానే యుద్ధ ట్యాంకర్లను మల్కాపూర్ లోని మైదాన ప్రాంతాలతో పాటు ఇక్కడి చెరువులో నూ ట్రైయల్ రన్ నిర్వహించారు. నీటిలో ప్రయాణించేటప్పుడు ఇవి ఏ తీరుగా పనిచేస్తున్నా యో శాస్త్రవేత్తల బృందం పరీక్షించింది.

ఈ సమయంలో యుద్ధ ట్యాంకర్లు, వాటి విన్యా సాలను వీక్షించేందుకు స్థానిక ప్రజలు గుమ్మిగు డారు. వీటి విన్యాసాలు ప్రయాణాన్ని చూసి స్థానికులు ఆశ్చర్యపడ్డారు.

ఎద్దుమైలాపూర్

2 లో

మొదటి పేజీ తరువాయి భాగం

# రేపటి నుంచే గ్రూప్ 2 పరీక్షలు!

మొదటిరోజు పరీక్ష రేపు ఆదివారం పేపర్ -1 ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు..పేపర్ -2 మధ్యా హ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు జరుగుతుంది. రెండో రోజు పరీక్ష డిసెంబర్ 16 సోమవారంపేపర్ 3 ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు, పేపర్ 4 మధ్యా హ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు జరుగుతుంది.

ఒక్కో పేపర్ లో 150 ఆబ్జెక్టివ్ ప్రశ్నలు ఉంటాయి. సమాధానం రాసేందుకు అభ్యర్థులకు OMR షీట్‌ను అందజేస్తారు. గ్రూప్ -2 పరీక్ష నిర్వహణకు 49,843 మంది విద్యాసంస్థల సిబ్బందిని కేటాయించారు. వీరితో పాటు జిల్లా కలెక్టర్ కార్యాలయ సిబ్బంది 1,719 మంది పాల్గొననున్నారు.

అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్రూప్ -2 పరీక్షకు భారీ బందోబస్తును ఏర్పాటు చేయనున్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ ను అమలు చేయనున్నారు. పరీక్ష నిర్వహణకు 6,865 మంది పోలీసులతో భద్రత కల్పించనున్నారు. సీసీ కెమెరాలతో నిఘాలో పరీక్షలు జరుగుతాయి.

అభ్యర్థులు గుర్తు పెట్టు కోవాల్సిన నిబంధనలు

ప్రతి పేపర్ పరీక్ష ప్రారం భానికి అరగంట ముందే ఎగ్జామ్ సెంటర్ గేట్లు మూసివేస్తారు. ఉద యం 9.30, మధ్యాహ్నం 2.30 కి గేట్లు మూసివేత ఉదయం 8.30 నుంచి, మధ్యాహ్నం 1.30 నుంచి పరీక్ష కేంద్రంలోకి అభ్యర్థు లను అనుమతి ఇస్తారు.

పరీక్ష హాల్ లోకి బ్లూ ఆర్ బ్లాక్ బాల్ పాయింట్ పెన్, పాస్ పోటో అంటించిన హాల్ టికెట్ తో పాటు ఏదైన ప్రభుత్వ ఫోటో ఐడెంటింటి కార్డు తీసుకొని రావాలి
ఎలక్ట్రానిక్ వస్తువులు, పేపర్లు, అదనపు స్టేషనరీ ని అనుమతించరు.

మహిళా అభ్యర్థులకు మంగళ సూత్రం, గాజులు వంటివి మాత్రమే అను మతి ఇస్తారు. ఇతర ఆభరణాలను కూడా అనుమతించరు. షూస్ ధరించిన వారిని పరీక్ష కేంద్రంలోకి అనుమతిం చరు.పరీక్షా కేంద్రాలను ఒకరోజు ముందుగానే చూసుకొని సరైన సమయంలో ఎగ్జామ్ కేంద్రానికి చేరుకోవాలి

మొదటి పేజీ తరువాయి భాగం

## మహిళలను కోటీశ్వరుల ను చేయడమే ప్రభుత్వ ధ్యేయం

**2. కొత్త గూడ గ్రామం లో 25 లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయితీ భవనం ను శనివారం ప్రారంభించిన మంత్రి సీతక్క, జిల్లా పాలనాధికారి రాజర్షి షా, జిల్లా ఎస్పీ గౌస్ ఆలం, ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా, తదితరులు**





**3. ఉట్నూర్ మండలం శ్యామ్ పూర్ లో మంత్రి సీతక్క జిల్లా పాలనాధికారి రాజర్షి షా, జిల్లా ఎస్పీ గౌస్ ఆలం, ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా MLC దండే విఠల్, శాసన సభ్యులు వెడ్మ బొజ్జు లతో కలిసి 12 లక్షలతో నూతన అంగన్వాడి భవన నిర్మాణానికి , కోళ్లఫామ్, చెక్ డ్యాం, పొలంబాటలు నిర్మాణానికి శంకుస్థాపన లు, 124 స్వయం సహాయక సంఘాల కు 7 కోట్ల 59 లక్షల రూపాయల బ్యాంకు లింకేజి చెక్కు లను అందజేత**

**4. శ్యాంపూర్ గ్రామం లో ఐసిడిఎస్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన**



**కార్యక్రమం లో అన్న ప్రాసన, సీమంతల కార్యక్రమం**

**5. శంకర్ గూడ నుండి దుబ్బగూడ వరకు బిటి రోడ్డు నిర్మాణం పనులకు శంఖుస్థాపన.**

**మహిళలను కోటీశ్వరుల ను చేయడమే ప్రభుత్వ ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ, ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.**

**మహిళలు వ్యాపారవేత్తలు గా ఎదిగేలా 17 రకాల వ్యాపారాలను గుర్తించామని, బ్యాంకు రుణాలు తీసుకోవడం, తిరిగి చెల్లించడంలో అవార్డులు అందుకుంటున్న మహిళలకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. మహిళల కోసం ప్రభుత్వం ఉచిత బస్సు సౌకర్యం, మహిళలు తయారు చేసే ఉత్పత్తులకు మార్కెట్ సౌకర్యం కల్పించేలా హైదరాబాద్ శిల్పారామం లో షాప్స్ మహిళలకు కేటాయించడం జరిగిందని తెలిపారు.**

**ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు.**

**ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఐటిడిఎ పిఓ ఖుష్బూ గుప్తా, mlc దండే విఠల్, శాసన సభ్యులు వెడ్మ బొజ్జు, సబ్ కలెక్టర్ యువరాజ్ మార్మాట్, ట్రైనీ కలెక్టర్ అభిగ్యాన్ మాలవియ, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు .**

**జిల్లా పౌర సంబంధాల అధికారిణి అదిలాబాద్ గారి చే జారీ చేయనైనది.**

# సరస్వతి పుష్కరాలకు సమగ్ర ఏర్పాట్లు చేయండి : మంత్రి సురేఖ




**రిపబ్లిక్ హిందుస్థాన్ ,భూపాలపల్లి :**

**భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో అంతర్వాహినిగా ప్రవహించే సరసవతీ నది పుషక్‌రాలకు సమగ్ర ఏర్పాట్లు చేయాలని, ఈ పుష్కరాలకు పక్క మన రాష్ట్రంతో పాటు పక్క రాష్ట్ర భక్తులు కూడా వస్తారని, ఎవరికీ ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూడాలని శుక్రవారం దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. సరస్వతీ నదికి 2025లో పుష్కరాలు రానున్న నేపథ్యంలో, నిర్వహణకు అధికారులు అంచనా నివేదికలు సిద్ధం చేయాలన్నారు.**

## నియోజకవర్గాన్ని సమష్టిగా అభివృద్ధి చెద్దాం : ఎమ్మెల్యే



**వరంగల్ జిల్లా కలెక్టరేట్లో శుక్రవారం వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లతో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి నిర్వహించిన వివిధ అభివృద్ధి కార్యక్రమాల అమలు తీరుపై సమీక్ష నిర్వహించారు. పరకాల నియోజక వర్గం అభివృద్ధి పథంలో నడిపించేందుకు రెండు జిల్లాల కలెక్టర్లు, సంబంధిత జిల్లా అధికారులు కృషి ఎంతో అవసరమన్నారు. మెప్మా, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ మహిళలను ఉపాధి అవకాశాలు పెంచుతమన్నారు.**

మొదటి పేజీ తరువాయి భాగం

కార్యక్రమాలను ఏర్పాటు చేశారు అధికారి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అటవీ జంతువులు అడవులలో ఉండడం సహజం కావున ఇలాంటి సంఘటనలు అప్పుడప్పుడు జరుగుతుంటాయి ఎవరు భయభ్రాంతులకు గురికాకుండా చూడాలని తెలిపారు ఈరోజు మనకపూర్ మరియు గోసాయి ఉమ్మడా గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు వ్యవసాయ పంట పొలాల పనులకు వెళితే గుంపులుగా వెళ్లాలని శబ్దాలు చేస్తూ వెళ్లాలని సూచించారు. వారితోపాటు డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ కవిత బీట్ ఆఫీసర్లు సజన్లాల్ శ్యామ్ తిరుపతి ఈశ్వర్ డేద్ర బేస్ క్యాంప్ సిబ్బంది గ్రామ పటేల్ లక్ష్మణ్ హరిచంద్ శంభూ తదితరులు పాల్గొన్నారు.

## చిరుతపులి దాడి లో గాయ పడ్డ మహిళ



రిపబ్లిక్ హిందూస్తాన్, బజార్ హత్నూర్ మండలంలోని డెడ్రా గ్రామానికి చెందిన అర్కా భీమాబాయి శనివారం ఉదయం బహిరభూమికి వెళ్లిన సమయంలో చిరుతపులి దాడి చేసింది. తలకు తీవ్రంగా గాయాలు కావడంతో బజార్ హత్నూర్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం లో ప్రథమ చికిత్స అందించి ఆదిలాబాద్ రిమ్స్ కు తరలించారు.. సంఘటన స్థలానికి డిప్యూటీ ఎఫ్ఆర్ వో ప్రవీణ్ సిబ్బందితో చేరుకొని పరిశీలించారు.సదరు గ్రామస్తులు మహిళకు ప్రభుత్వం తరపున నాణ్యమైన వైద్యం అందించాలని కోరుతున్నారు.

మొదటి పేజీ తరువాయి భాగం

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు.

కుటుంబ సభ్యులతో సీఎం నివాసానికి వెళ్లిన సింధు ఈ నెల 22న రాజస్థాన్ లో జరిగే తన వివాహానికి రా వాలని.. సీఎంకు శుభలేఖ అందించి ఆహ్వానించి ఆహ్వానం పలికారు. కాగా ఈ రోజు మధ్యహ్నాం కుటుంబ సభ్యుల నడుమ ఎంగేజ్‌మెంట్ నిర్వహిం చారు. ఈ సందర్భంగా పీవీ సింధు, వెంకట దత్తసాయి రింగ్స్ మార్చుకున్నారు. ఎంగేజ్‌మెంట్ ఫొటోను సింధు ఇన్‌స్టాగ్రామ్ వేదికగా అభిమానులతో పంచుకున్నది. ఒకరి ప్రేమ దక్కిన




మొదటి పేజీ తరువాయి భాగం

సమయంలో.. తిరిగి మనం ప్రేమించాలి" అని క్యాప్షన్ తో ఫొటోను షేర్ చేసింది. ఎంగేజ్‌మెంట్ సందర్భంగా ఇద్దరూ కేక్ కట్ చేశారు. సింధు వివాహ వేడుక ఈ నెల 22న రాజస్థాన్‌లో ఉదయ్‌పూర్‌లోని ప్యాలె స్‌లో ఘనంగా నిర్వహించేం దుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

**ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో తయారైన ఈ యుద్ధ ట్యాంకర్.. ఒక్కొక్క టి 14.5 టన్నుల బరువుతో రూపొందించారు. ఈ ట్యాంకర్ పై ఒకేసారి పదిమంది ప్రయాణం చేసే అవకాశం ఉంది. నేల మీదే కాకుండా నీటిలో ప్రయా ణించే సమయంలోనూ ఈ ట్యాంకర్ పై పదిమంది ప్రయాణించవచ్చని చెబుతున్నారు.**
.



## పరీక్ష కేంద్రాల వద్ద 163 బీఎన్ఎస్ సెక్షన్ అమలు : ఎస్పీ



రిపబ్లిక్ హిందుస్థాన్ , నిర్మల్ :

నిర్మల్ లో ఈనెల 15, 16 తేదీల్లో నిర్వహించే గ్రూప్-2 పరీక్షల దృష్ట్యా పరీక్ష కేంద్రాల వద్ద 163 బీఎన్ఎస్ సెక్షన్ లు అమలు చేస్తున్నట్లు శుక్రవారం జిల్లా ఎస్పీ జానకి షర్మిల తెలిపారు. పరీక్ష రోజు ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు జిరాక్స్ సెంటర్, ఇంటర్నెట్, స్టేషనరీ దుకాణాలను మూసి ఉంచాలని సూచించారు.

## చంచల్ గూడ జైలు నుండి విడుదలైన అల్లు అర్జున్



రిపబ్లిక్ హిందుస్థాన్ ,హైదరాబాద్ :

సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కేసలాటకు సంబంధించిన కేసులో అరెస్ట్ అయిన సినీ నటుడు అల్లు అర్జున్ శుక్రవారం రాత్రి మంజీరా బ్యారక్‌లో ఉన్నారు. ఆయన కోసం జైలు సిబ్బంది ఏర్పాట్లు చేశారు.

నిన్న రాత్రి వరకు అల్లు అరవింద్ జైలు వద్ద చా◌ాలా సేపు వేచి చూశారు. విడుద లలో జాప్యం జరగటంతో... జైలు వద్ద నుంచి అల్లు అరవింద్ వెళ్లిపోయారు. నిన్న రాత్రి వరకు అల్లు అర్జున్ అభిమానులు జైలు వద్దకు భారీగా చేరుకున్నారు.

తమ అభిమాన హీరోకి మద్దతుగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అయితే విడుదల కుదరక పోవటంతో నిరాశతో వెనుదిరిగారు.అల్లు అర్జున్ విడుదల నేపథ్యంలో ఆయన అభిమానులు చంచల్ గూడ జైలు వద్దకు చేరుకున్నారు.

ఈ క్రమంలో జైలు పరిసర ప్రాంతాల్లో పోలీసులు బందోబస్తు చర్యలు చేపట్టారు. మరోవైపు అల్లు అర్జున్ నివాసం వద్ద కూడా అభిమానుల సందడి ఉంది. దీంతో అక్కడ కూడా పోలీసులు... భారీగా బందోబస్తు ఏర్పాటు చేశారు.

అల్లు అర్జున్ కేసులో నాంపల్లి కోర్టు రిమాండ్ విధించగా... హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసిన సంగతి తెలిసిందే. ఆలస్యంగా తీర్పు రావటంతో... అప్పటికే అల్లు అర్జున్ ను చంచల్ గూడ జైలుకు తరలించారు.

బెయిల్ మంజూరు పత్రాలు సమర్పించే విషయంలో ఆలస్యమైంది. లాయర్లు తెచ్చిన బెయిల్ కాపీ సరిగా లేకపోవటం కూడా విడుదలకు ఆలస్యమైంది. దీంతో శుక్రవారం రాత్రి అంతా కూడా ఆయన జైలులోనే ఉండాల్సి వచ్చింది. ఇవాళ ఉదయమే విడుదల చేశారు.

## *బిజెపి అగ్రనేత ఎల్ కే అద్వానీ కి అస్వస్థత*



*రిపబ్లిక్ హిందుస్థాన్ , హైదరాబాద్ డిసెంబర్ 14 : భారతీయ జనతా పార్టీ బీజేపీ సీనియర్ నాయకుడు.మాజీ ఉప ప్రధాని, ఎల్.కె అద్వానీ (97) ఈరోజు ఉదయం అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆయన్ని అపోలో ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారు. ఆయన ఆరోగ్య స్థితిపై వైద్యులు స్పష్టమైన ప్రకటన చేయవలసి ఉంది..*

## 15న తిరుమలలో కార్తీక పర్వ దీపోత్సవం



రిపబ్లిక్ హిందుస్థాన్ ,హైదరాబాద్ ( డిసెంబర్ 14 ) :

శ్రీవారి ఆలయంలో డిసెంబర్ 15న సాలకట్ల కార్తీక పర్వదీపోత్సవాన్ని టీటీడీ ఘనంగా నిర్వహించనుంది. కార్తీక పౌర్ణమినాడు శ్రీవారికి సాయంకాల కైంకర్యాలు, నివేదనలు పూర్తి అయిన తరువాత ఈ దీపోత్సవం నిర్వహిస్తామని తెలిపారు. సాయంత్రం మంగళవాయిద్యాలతో ఊరేగింపుగా విమాన ప్రదక్షిణం చేస్తూ ఆనంద నిలయంలో శ్రీవారికి హారతి ఇస్తామన్నారు. ఈ కారణంగా 15వ తేదీన సహస్రదీపాలంకరణ సేవను, పౌర్ణమి గరుడసేవను టీటీడీ రద్దు చేసింది.

## వరంగల్ జూ పార్కుకు పులిని తరలించిడంతో సందర్శకులు పెరిగారు



రిపబ్లిక్ హిందుస్థాన్ , వరంగల్ :

రాష్ట్రంలోని అన్ని జూ పార్కులతో పాటు, అర్బన్ ఫారెస్ట్ పార్కులను మెరుగైన సౌకర్యాలతో తీర్చిదిద్ది, పర్యావరణహిత కార్యక్రమాలతో సందర్శకులను ఆకట్టుకునేలా కార్యాచరణను అమలుచేయాలని శుక్రవారం, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ ఆదేశించారు. రాష్ట్ర సచివాలయంలో జూస్ అండ్ పార్క్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ 13వ గవర్నింగ్ బాడీ సమావేశం జరిగింది. వరంగల్ జూ పార్కుకు పులిని తరలించిన తర్వాత సందర్శకుల సంఖ్య పెరిగిందన్నారు.

మొదటి పేజీ తరువాయి భాగం

అనుమతించడం జరగదని తెలిపారు.
3) పరీక్షా కేంద్రం పరిసర ప్రాంతాలలో 163 బిఎన్ఎస్ఎస్ (144 సెక్షన్) అమల్లో ఉన్నందున ప్రజలు ఎవరు గూమికూడి ఉండకూడదని తెలిపారు.
4) పరీక్ష కేంద్రం 500 మీటర్ల దూరం వరకు ఎలాంటి జిరాక్స్ సెంటర్లు తెరిచి ఉండకుండా చూసుకోవాలని తెలిపారు.
5) పరీక్షా కేంద్రంలోనికి ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలను సెల్ ఫోన్ లను, చేతి గడియారాలను, క్యాలిక్యులేటర్లను అనుమతించడం జరగదని అభ్యర్థులు గమనించి ముందు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.
జిల్లా వ్యాప్తంగా 29 కేంద్రాల నందు 10,428 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యాలా అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు తెలిపారు. ఏర్పాటు చేసిన ఐదు రూట్లలో సీఐ స్థాయి అధికారి ఇన్చార్జిగా ఉంటూ, ఎస్ఐ స్థాయి అధికారి ద్వారా నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహిస్తారని తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద డిఎఫ్ఎండి, హెచ్ హెచ్ ఎం డి లు ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా తనిఖీ చేసి లోపలికి అనుమతించడం జరుగుతుందని తెలిపారు. మహిళ అభ్యర్థులకు ప్రత్యేకంగా మహిళా సిబ్బంది ద్వారా తనిఖీ చేయడం జరుగుతుందని తెలిపారు. పట్టణంలో ఎలాంటి ట్రాఫిక్ సమస్యల తలెత్తకుండా ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది ద్వారా బందోబస్తు చర్యలను చేపడుతున్నట్లు తెలియజేశారు. పట్టణంలో అభ్యర్థులకు పరీక్షా కేంద్రాలకు సంబంధించిన సూచిక బోర్డులను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఎలాంటి అత్యవసరం సమయంలోనైనా అభ్యర్థులు డైల్-100 ద్వారా పోలీసు యంత్రాంగం సేవలను వినియోగించుకోవచ్చని తెలిపారు. పరీక్షా పత్రాల మరియు జవాబు పత్రాల తరలింపులో ప్రత్యేక పోలీసు

## లోక్ అదాలత్ కు భారీ స్పందన : జిల్లా ఎస్పీ గౌష్ ఆలం

1771 కేసుల పరిష్కారం.
334 ఎఫ్ఐఆర్,25 ఈ పెట్టి, 1373 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల పరిష్కారం.
39 సైబర్ క్రైమ్ కేసులలో బాధితులకు రూ 8,46,764/- తిరిగి అందజేత.
లోక్ అదాలత్ విజయానికి కృషిచేసిన సిబ్బంది ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేసిన జిల్లా ఎస్పీ.
లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించిన న్యాయ సేవా అధికార సంస్థకు ప్రత్యేక అభినందనలు.



రిపబ్లిక్ హిందుస్థాన్ , ఆదిలాబాద్ : డిసెంబర్ 14న జరిగిన జాతీయ లోక్దాల కార్యక్రమానికి జిల్లా ప్రజల నుండి భారీ స్పందన వచ్చిందని జిల్లా ఎస్పీ గౌష్ ఆలం ఐపిఎస్ తెలియజేశారు. శనివారం పోలీసు ముఖ్య కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేస్తూ లోక్ అదాలత్ కార్యక్రమంలో పరిష్కరించిన కేసుల వివరాలను వెల్లడించారు. రాజీమార్గమే రాజమార్గం అంటూ జిల్లా ప్రజలు విశేష స్పందనను చూయించి రాజి కుదుర్చుకొని ఇరు వర్గాల కాక్షి దారులు విజయవంతంగా కేసులను పూర్తి చేసుకున్నారని తెలిపారు. జిల్లాలోని పరిష్కరించబడిన కేసులు మొత్తం 1732 కేసులుగా గుర్తించబడినదని తెలిపారు. ఇందులో ఐపిసి కేసులు 334 పరిష్కరించగా, 25 ఈ పెట్టి కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 1373 ఉండగా వాటికి రూ 13,73,000/- ఫైన్ విధించినట్లు తెలియజేశారు. వీటన్నింటికీ అదనంగా జిల్లా వ్యాప్తంగా నమోదైన 39 సైబర్ క్రైమ్ కేసులలో బాధితులు పోగొట్టుకున్న 8,46,764/- డబ్బును తిరిగి వారికి అందించడానికి ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. ఎఫ్ఐఆర్ కేసులలో ఈ పెట్టి కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, మరియు ఎక్సైజ్ కేసులు, నేర నిరూపణ ఉన్న నిందితులు స్వయంగా న్యాయస్థానాలకు హాజరై తప్పులను ఒప్పుకోవడంతో ఈ కేసులను పరిష్కరించినట్లు తెలిపారు. పోలీస్ స్టేషన్లో నమోదైన కొట్లాట, భార్యాభర్తల మధ్య గల వివాహ సంబంధమైన వివాదములు, అత్తింటి వారి వేధింపులు, అన్ని రకాల క్రిమినల్ కేసులు, నిందితులు బాధితులు కలిసి హాజరై రాజీమార్గంలో రాజీ పడటంతో కేసులను కొట్టివేసినట్లు తెలిపారు. కేసులను పరిష్కరించడంలో కీలక పాత్ర పోషిస్తూ విధులను నిర్వర్తించిన కోర్టు డ్యూటీ అధికారులను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా పోలీసు వ్యవస్థతో వివిధ సమావేశాలు ఏర్పాటు చేస్తూ లోక్ అదాలత్ విజయవంతం కావడానికి కృషి చేసిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి కే ప్రభాకర్ రావు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు పోలీస్ శాఖ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రతిరోజు శాంతి భద్రతల సమస్యలను పరిరక్షిస్తూ అదేవిధంగా కోర్టు డ్యూటీ విధులను పర్యవేక్షిస్తూ లోక్ అదాలత్ విజయవంతం కావడానికి కృషిచేసిన డి సి ఆర్ బి డి ఎస్ పి బి సురేందర్ రెడ్డి, ఆదిలాబాద్ డిఎస్పిఎల్ జీవన్ రెడ్డి, సైబర్ క్రైమ్ డిఎస్పి హసిబిల్లా, సిబ్బంది హకీం, వెంకటమ్మ, సుభాష్ యాదవ్, శేఖర్, వెంకటేష్, సిబ్బంది తదితరులను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

Printed , Published , Edited and Owned by Rathod Raju , Printed at Jal Bhavani Printing Press (Individual EDITOR And owner of printing press ) , H.No. 2-42 , Village : Jamidi Mdi . Ichoda Dist . Adilabad . , State : Telangana , Pin code - 504 307 ( T.S. ) , RNI Reg.: TELTEL/2021/83468 EDITOR : RATHOD RAJU , Contact Numbers : 9908940762 , 8985614333 . Email : rhdaily.in@gmail.com .web : www.republichindustan.com

## అల్లు అర్జున్ అరెస్ట్‌ను ఖండించిన వైసీపీ నేతలు



అల్లు అర్జున్ అరెస్టును ఎమ్మెల్సీ బొత్స, మాజీ మంత్రి రోజా ఖండించారు. 'నటీనటులు ప్రమోషన్ కోసం థియేటర్‌కు వెళ్లడం ఇండస్ట్రీ సంప్రదాయం. అల్లు అర్జున్ వెళ్లటం నేరమా? భద్రతనివ్వాల్సిన బాధ్యత పోలీసులది కాదా? పోలీసుల తీరు అనుమానాలకు దారితీస్తోంది' అని రోజా అన్నారు. మోహన్ బాబు, బన్నీ వివాదాల్లో ప్రభుత్వం తొందరపడిందని, గోదావరి పుష్కరాల్లో 20 మంది చనిపోతే పోలీసుల వైఫల్యమే కారణమన్నారని బొత్స గుర్తు చేశారు.

## వైద్య పరీక్షలు వంద శాతం పూర్తి చేయాలి




కరీంనగర్: కరీంనగర్ జిల్లాలో ఆరోగ్య మహిళ కార్యక్రమం ద్వారా మహిళలకు నిర్వహిస్తున్న వైద్య పరీక్షలు నూరు శాతం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వైద్యశాఖ అధికారులను ఆదేశించారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సభ కార్యక్రమం నగరంలోని లక్ష్మీనగర్ లో గల కె. ఈ. ఎస్ గార్డెన్ లో జరిగింది. కలెక్టర్ హాజరై మాట్లాడుతూ గర్భిణీలకు నాలుగు ఆరోగ్య పరీక్షలు తప్పనిసరని సూచించారు.

## ఒకే రోజు 50 కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు

జగిత్యాల: జగిత్యాల జె. ఎస్. రామ్ వెల్ పట్టణ ఆరోగ్య కేంద్రంలో పురుషులకు శుక్రవారం నిర్వహించిన చేసే ఎన్ఎస్వి శాశ్వత కుటుంబ నియంత్రణ పద్ధతిలో ఒకే రోజు విజయవంతంగా 50 ఆపరేషన్ చేసినట్లు ఎంఎస్వి సర్జన్ డాక్టర్ యాకూబ్ పాషా తెలియజేశారు. క్యాంపు నిర్వహణలో సహకరించిన అందరిని జిల్లా వైద్యాధికారి ప్రమోద్ కుమార్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ జైపాల్ రెడ్డి, వైద్యాధికారి డా. చైతన్య రాణి పాల్గొన్నారు.



## బెల్లంపల్లిలో 80 గ్రాముల గంజాయి పట్టివేత


**రిపబ్లిక్ హిందుస్థాన్ , బెల్లంపల్లి 14 మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో 80 గ్రాముల గంజాయితో ఇద్దరు వ్యక్తులు పోలీసులకు పట్టుబడ్డారు. బెల్లంపల్లి రూరల్ సీఐ అఫ్జలుద్దీన్ తెలిపిన వివరాల ప్రకారం.. బెల్లంపల్లి రైల్వే స్టేషన్ ముందు అక్రమంగా గంజాయిని తరలిస్తున్న పెద్దపెల్లి జిల్లా అంబేద్కర్ నగర్ కు చెందిన ఎండీ. జావీద్, ఎండీ. సల్మాన్ అనే ఇద్దరు వ్యక్తుల వద్ద 80 గ్రాముల గంజాయిని పట్టుకున్నారు. గంజాయి తరలింపు సమాచారం మేరకు రైల్వే స్టేషన్ వద్ద నిందితులను పట్టుకున్నారు. పంచనామా చేసి బెల్లంపల్లి 2 టౌన్ పోలీస్ స్టేషన్ కు గంజాయితో సహా నిందితులను తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నిందితులను పట్టుకున్న వారిలో టూ టౌన్ ఎస్ఐ మహేందర్ ఉన్నారు.**

## మృతురాలి కుటుంబానికి అభిమన్యు బృందం ఆర్థిక సహాయం



రిపబ్లిక్ హిందుస్థాన్ , ఇచ్చోడ : శనివారం రోజు ఇచ్చోడ మండలం గుబ్బ గ్రామానికి చెందిన బాలింత కనక జంగుబాయి ఆకస్మికంగా మృతి చెందిన వార్త తెలుసుకొని అభిమన్యు టీం రూపాయలు 30 వేలు మరియు లక్ష్మి సౌజన్యంతో పాపా పాల కోసం టెంట్ హౌస్ యజమాని సౌజన్యంతో ఒక ఆవు దూడ సహాయం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మెస్రం శేఖర్ బాబు , పెందుర్ దీపక్ , మెస్రం లింగు , పనుపట్టే సుభాష్ , తొడసం నాగోరావ్, కోడప నగేష్ , మెస్రం దేవ్ రావ్, మెస్రం బాదు, మెస్రం మనిక్ రావ్, మెస్రం శ్రీదేవి , సిడం లక్ష్మి , సిడం విశ్వనాథ్ , మాదవి లక్మన్, సిడం హరీరాం తదితరులు పాల్గొన్నారు.

## నేటి రాశి ఫలాలు ఆదివారం 15 -12-2024

| | |
|---|---|
| **మేష రాశి (Aries):**   | రేపు మీరు కొన్ని కొత్త అవకాశాలను కలిగి ఉంటారు. సానుకూల దృక్పథంతో ముందుకి సాగండి. |
| **వృషభ రాశి (Taurus):**   | కుటుంబంతో గడపడానికి ఇది సమయం. మనస్సుకు ప్రశాంతత మరియు ఆనందం దొరుకుతుంది. |
| **మిథున రాశి (Gemini):**   | సమర్థవంతమైన సంభాషణలు జరిపి, మీ వృత్తి పరంగా మంచి అవకాశాలు పొందవచ్చు. |
| **కర్కాటక రాశి (Cancer):**   | మీ ఆరోగ్యం పై దృష్టి పెట్టండి. మంచి ఆహారపు అలవాట్లను పాటించండి. |
| **సింహ రాశి (Leo):**   | కొత్త ప్రాజెక్టుల ప్రారంభానికి అనుకూల దినం. సృజనాత్మకతతో ముందుకు సాగండి |
| **కన్య రాశి (Virgo):**   | పాత స్నేహితులతో మళ్ళీ కలుసుకోవడం జరగవచ్చు. భావోద్వేగ పరమైన మద్దతు పొందండి |
| **తుల రాశి (Libra):**   | ఫైనాన్షియల్ డిసిజన్స్ తీసుకోవడానికి మంచి సమయం. వ్యాపారంలో విజయాలు పొందవచ్చు. |
| **వృశ్చిక రాశి (Scorpio):**   | మీరు ఏవైనా సవాళ్లను ఎదుర్కొనవచ్చు కానీ ధైర్యంతో వాటిని అధిగమించవచ్చు. |
| **ధనుస్సు రాశి(Sagittarius):**   | ప్రయాణాలకి అనుకూల సమయం. మీకు సరికొత్త అనుభవాలు దొరుకుతాయి. |
| **మకర రాశి (Capricorn):**   | వృత్తి పరంగా మీరు మంచి గుర్తింపు పొందవచ్చు. మీ కృషి ఫలితాలు ఇస్తుంది. |
| **కుంభ రాశి (Aquarius):**   | స్నేహితులతో సమయం గడపడం ఆనందాన్ని ఇస్తుంది. సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనండి |
| **మీన రాశి (Pisces):**   | మీరు సృజనాత్మక ప్రాజెక్టులపై మంచి అభివృద్ధి సాధించవచ్చు. ఆత్మవిశ్వాసంతో పనిచేయండి |

నోట్ : ఇవి సాధారణ సూచనలు మాత్రమే. వాస్తవ ఫలితాలు మీ వ్యక్తిగత పరిస్థితులపై ఆధారపడి ఉంటాయి. మీరు మరింత సమాచారం కోసం ఆసక్తి చూపించవచ్చు.

Printed , Published , Edited and Owned by Rathod Raju , Printed at Jal Bhavani Printing Press (Individual EDITOR And owner of printing press ) , H.No. 2-42 , Village : Jamidi Mdi . Ichoda Dist . Adilabad . , State : Tel-angana , Pin code - 504 307 ( T.S. ) , RNI Reg.: TELTEL/2021/83468 EDITOR : RATHOD RAJU , Contact Numbers : 9908940762 , 8985614333 . Email : rhdaily.in@gmail.com .web : www.republichindustan.com